* ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై.



10-11-2013 ఓంశాంతి ఉదయము మురళి "అవ్యక్త బాప్‌దాదా" రివైజ్ 21-05-77 మధువనము

# " సంగమయుగీ బ్రాహ్మణ జీవితములోని విశేష గుణము మరియు కర్తవ్యము "

మీ వర్తమాన సంగమయుగీ బ్రాహ్మణ జీవితములోని విశేషత ఏమిటో తెలుసా? మీ విశేష గుణము, కర్తవ్యము ఏమిటో తెలుసా? ఆ గుణము, ఆ కర్తవ్యము మరి ఏ ఇతర యుగములోనూ ఉండదు. ఆ విశేష గుణము ఏది? నాలెడ్జ్‌ఫుల్, మాస్టర్ జ్ఞాన సాగరులు. కర్తవ్యము - విశ్వ సేవాధారి అనగా ఈశ్వరీయ సేవాధారులు. ఈ రెండు విశేషతలను నిరంతరం స్మృతిలో ఉంచుకుంటున్నారా? మేము విశ్వ సేవాధారులమని కూడా చెప్తారు కదా! విశ్వ సేవాధారికి నిర్వచనం ఏది? విశ్వ సేవాధారి అని ఎవరిని అంటారు? వారి లక్షణాలేవి? వారి లక్ష్యమేది? వారికి లభించు ప్రాప్తి ఏమిటి? విశ్వ సేవాధారుల లక్షణం - వారు సదా తమ సేవ ద్వారా విశ్వాన్ని సంపన్నంగా, సుఖవంతంగా చేస్తారు. దేనితో ? అప్రాప్తిగా ఉన్న ఈశ్వరీయ సుఖముతో, శాంతి మరియు జ్ఞాన ధనముతో, సర్వ శక్తులతో సర్వ ఆత్మలను భికారుల నుండి అధికారులుగా చేస్తారు. ఎందుకనగా విశ్వ సేవాధారులు అందరినీ సదా కళ్యాణ దృష్టి మరియు దయా దృష్టితో చూస్తారు. అందువలన వారికి సదా విశ్వమును పరివర్తన చేసే తీరాలి అనే లక్ష్యముంటుంది. వారికి రాత్రి-పగలు ఇదే పట్టుదల(లగ్నము) ఉంటుంది.

సేవాధారులలో ఏ లక్షణాలు కనిపిస్తాయి? వారు ప్రతి సెకండును, ప్రతి సంకల్పమును, మాటను, కర్మను, సంబంధమును, సంపర్కమును అన్నిటిని సేవలోనే ఉపయోగిస్తారు. వారు సేవ కొరకు నాలుగు గంటలు, ఆరు గంటలు అని సమయాన్ని కేటాయించరు. ప్రతి అడుగులో అలసిపోకుండా సేవ చేస్తూనే ఉంటారు. వారు చూస్తున్నా, నడుస్తున్నా, తింటున్నా, త్రాగుతున్నా అన్నింటిలోనూ సేవ ఇమిడి ఉంటుంది. ముఖ్యమైన సేవా సాధనాలు - స్మృతి, వృత్తి, దృష్టి, కృతి. ఈ అన్ని రకాలుగా సేవ చేయుటలో తత్పరులై ఉంటారు. 1) స్మృతి ద్వారా సర్వ ఆత్మలను సమర్థ స్వరూపులుగా చేస్తారు. 2) వృత్తి ద్వారా వాయుమండలమును పావనంగా, శక్తిశాలిగా చేస్తారు. 3) దృష్టి ద్వారా ఆత్మలకు స్వయంను మరియు తండ్రిని సాక్షాత్కారం(ఆత్మ సాక్షాత్కారం, పరమాత్మ సాక్షాత్కారం) చేయిస్తారు. 4) కృతి ద్వారా శ్రేష్ఠ కర్మలాచరించుటకు తమను తాము నిమిత్తము చేసుకొను ధైర్యము చేయు ప్రేరణనిప్పిస్తారు.

ఇటువంటి సేవాధారులు రాత్రి-పగలు తమ విశ్రాంతిని కూడా త్యాగము చేసి సేవలోనే విశ్రాంతిని అనుభవము చేస్తారు. అలాంటి సేవాధారులుగా ఉన్నారా? అలాంటి సేవాధారుల సంబంధములోకి గాని, సంపర్కములోకి గాని వచ్చిన ఆత్మలు తమను తాము శాంతిని, శీతలతను, శక్తిని ఇచ్చు ఒక నీటి ప్రవాహము క్రింద(జలపాతము క్రింద) కూర్చున్నట్లు అనుభవము చేస్తారు లేక ఏదైనా ఒక ఆధారము, తీరము దొరికినట్లు అనుభవము చేస్తారు. ఇటువంటి సేవాధారుల సంకల్పాలు లేక శుభ భావనలు, శుభ కామనలు సూర్య కిరణాల వలె నలువైపులా వ్యాపిస్తాయి. ఎలాగైతే సేవాధారుల జడ చిత్రాలు అల్పకాలము కొరకు అల్పకాల

కోరికలను పూర్తి చేస్తాయో అలా చైతన్య చరిత్రవంతులైన సేవాధారులు సదా కాలానికి సర్వ కోరికలు పూర్తి చేస్తారు. వీరికి గుర్తుగానే కామధేనువును మహిమ చేస్తారు. ఏదైనా ఒక ఖజానా నిండుగా ఉంటే దాని ద్వారా ఎంత కావాలంటే అంత సంపన్నముగా కావచ్చు. అందులో ప్రసిద్ధమైపోతుంది. అయితే హద్దు ఖజానా(గని) ద్వారా ఒక వస్తువే లభిస్తుంది. కాని ఇది విచిత్రమైన గని. ఎవరికి ఏది కావాలంటే అది లభిస్తుంది. ఇటువంటి సేవాధారులు కలవర పడుతున్న, భ్రమిస్తున్న ఆత్మలకు సులభంగా గమ్యాన్ని అనుభవము చేయిస్తారు. ఇటువంటి సేవాధారులకు సదా హర్షితంగా ఉండు, సదా సంతుష్టంగా ఉండు వరదానాలు స్వతహాగా ప్రాప్తి అవుతాయి. ఎందుకంటే ప్రతి ఆత్మ పాత్ర భిన్నమైనదని వారికి తెలుసు. పాత్రధారులైన ఆత్మలు ఎలాంటి పాత్ర చేస్తున్నా అసంతుష్టము కారు. ఇటువంటి సేవాధారులు సదా మనస్ఫూర్తిగా, హర్షితంగా, సంతుష్టంగా ఉండుటకు ఏ పాట పాడ్తారు? "వాహ్ బాబా! ఓహో నా పాత్ర ! ఓహో మధురమైన డ్రామా! ఎప్పుడైతే స్వయం సదా మనసులో ఈ పాట పాడుతూ ఉంటారో అప్పుడే సర్వ ఆత్మలు ఇప్పుడే కాక కల్పమంతా వారిని వాహ్! - వాహ్! అని పొగుడుతూ ఉంటారు.

ఇటువంటి సేవాధారులు సదా విజయ మాలను ధరించినవారిగా ఉంటారు. సఫలత స్వతహాగా మా అధికారము అను నిశ్చయంలో నషాలో ఉంటారు. సదా సంపన్నముగా, తండ్రికి సమీపంగా అనుభవము చేస్తూ ఉంటారు. ఇది సేవాధారులకు కలిగే ప్రాప్తి. ఇటువంటి లక్ష్యమును, లక్షణాలను, ప్రాప్తిని అనుభవము చేస్తున్నారా? బ్రాహ్మణ జీవిత కర్తవ్యమే ఇది అయినపుడు మీ కర్తవ్యాన్ని యదార్థ రీతిగా నిభాయిస్తున్నారా? ఒకటి - తండ్రితో ప్రీతి నిభాయించుట, రెండవది - కర్తవ్యాన్ని నిభాయించుట. రెండూ నిభాయించేవారా లేక కేవలం చెప్పేవారేనా? కేవలం చెప్పేవారు కారు కదా? చెప్పేవారిగా కాక చేసేవారిగా కండి. సేవాధారుల మహత్మమేమిటో తెలిసిందా? మంచిది.

**ఇలా రాత్రి, పగలు సంపన్నమై సర్వులను సంపన్నము చేయువారు, సర్వ స్వరూపాలతో ఆల్‌రౌండ్ సేవ చేయువారు, సదా సర్వుల పట్ల కళ్యాణభావన, దయాభావన ఉంచువారు - ఇటువంటి విశేష సేవాధారులకు బాప్‌దాదా ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## తండ్రికి డైరెక్టుగా పిల్లలైన వారే డబల్‌పూజకు అధికారులుగా అవుతారు రివైజ్-24-5-77

బాప్‌దాదా ప్రతి పుత్రుని భాగ్యమును చూచి హర్షితులవుతున్నారు. మొత్తం విశ్వంలో కోట్లలో కొంతమందిగా మహిమ చేయబడిన ఆత్మలు, తండ్రిని పొందుకున్న ఆత్మలు ఎంత కొద్దిమంది ఉన్నారు! కేవలం తెలుసుకొనుటే కాక తెలుసుకొనుటతో పాటు పొందవలసినదేదో పొందుకున్నారు. ఇటువంటి తండ్రికి అతిస్నేహీ సహయోగీ పిల్లల భాగ్యమును చూస్తూ ఉండినారు. వాస్తవానికి ఆత్మలంతా వారి పిల్లలే కాని మీరు వారికి డైరెక్టు ప్లిలలు, శివవంశీ బ్రహ్మకుమార-కుమారీలు. విశ్వమంతటిలో ఎవరైనా ఇతరాత్మలు ధర్మ క్షేత్రములో గాని, రాజ్య క్షేత్రములో గాని గొప్పవారిగా లేక ప్రసిద్ధి గాంచిన వారుగా ఉండవచ్చు, ధర్మపితలుగా ఉండవచ్చు, జగద్గురువులుగా పిలిపించుకోవచ్చు కాని మాతా-పితల సంబంధముతో అలౌకిక

జన్మ, అలౌకిక పాలన మీకు తప్ప వారెవ్వరికీ ప్రాప్తి కాదు. అలౌకిక మాత-పితల అనుభవము వారికి కలలో కూడా లభించదు. కాని శ్రేష్ఠ ఆత్మలైన మీరు పదమాపదమ్ పతి ఆత్మలైన మీరు ప్రతిరోజు మాతా-పితల ప్రియస్మృతులు, సర్వ సంబంధాల ప్రియస్మృతులు తీసుకొనుటకు పాత్రులు. ప్రతి రోజు ప్రియస్మృతులు లభిస్తున్నాయి కదా. కేవలం ప్రియ స్మృతులే కాదు, సర్వశక్తివంతులైన తండ్రి పిల్లలైన మీ సేవాధారిగా అయ్యి ప్రతి అడుగులో తోడు నిభాయిస్తారు. అతి స్నేహంతో శిరో కిరీటములుగా, కంటి పాపలుగా చేసుకొని తమ జతలో తీసుకెళ్తారు. ఇటువంటి భాగ్యము జగద్గురువులకు గాని, ధర్మపితలకు గాని లేదు. ఎందుకంటే శ్రేష్ఠ ఆత్మలైన మీరు సన్ముఖములో తండ్రి నుండి శ్రీమతము తీసుకుంటున్నారు. ప్రేరణ ద్వారా, టచింగ్ ద్వారా కాదు, ముఖవంశావళి వారు. నేరుగా నోటి ద్వారా వింటున్నారు. ఇటువంటి భాగ్యము ఏ ఆత్మలకుంది? మెజారిటీ భారతవాసులు పేదవారు, అమాయక ఆత్మలు. అసలు మాకు తండ్రి ఎప్పుడైనా లభిస్తారా? అని నిరాశ చెందినవారుగా ఉండినారు. అటువంటి నిరాశ చెందినవారికే మరలా ఇటువంటి శ్రేష్ఠ భాగ్యము లభించింది. ఎవరైనా నిరాశ చెందినవారు ఆశావాదులుగా, అసంభవమనుకున్నది సంభవమౌతే ఎంత నషా, ఖుషీ కలుగుతుంది! ఇటువంటి భాగ్యము సదా మీ స్మృతిలో ఉంటుందా?

మొత్తం డ్రామాలో ఇతర ధర్మాత్మలను, మిమ్ములను చూడండి. ఎంత గొప్ప తేడా ఉంది? మొదటిది మీకు వినిపించాను - మీరు డైరక్టు పిల్లలు. మాత-పితల సంబంధము మరియు సర్వ సంబంధాల సుఖమును అనుభవము చేస్తున్నారు. డైరక్టు పిల్లలైనందున మీకు సహజంగా విశ్వ రాజ్య వారసత్వము సహజముగా ప్రాప్తి అవుతుంది. సృష్టి ఆదికాలము అనగా సత్యయుగము అంటే స్వర్గములోని సతోప్రధాన సంపూర్ణ ప్రాప్తి ఆత్మలైన మీకు మాత్రమే లభిస్తుంది. మిగిలిన ఆత్మలందరూ మధ్య కాలములో వస్తారు. శ్రేష్ఠ ఆత్మలైన మీరు అనుభవం చేయగా మిగిలిన సుఖాన్ని లేక రాజ్యమును రజోప్రధాన రూపంలో పొందుతారు. మీకు ధర్మము మరియు రాజ్యము రెండూ ప్రాప్తి అవుతాయి. కాని ఇతర ఆత్మలకు ధర్మముంటే రాజ్యముండదు, రాజ్యముంటే ధర్మముండదు. ఎందుకంటే ద్వాపరయుగము నుండి ధర్మము, రాజ్యము వేరైపోతాయి. అందుకు గుర్తు మొత్తం డ్రామాలో డబల్ కిరీటధారులు మీరు మాత్రమే. ఇంకా ఏమైనా చూశారా? ఇంకా విశేషతలున్నాయి. సంపూర్ణ ప్రాప్తి అంటే తనువు, మనసు, ధనము, సంబంధము, ప్రకృతి యొక్క సర్వ సుఖాలు అన్నింటిలో అప్రాప్తి వస్తువేదియూ ఉండదు. దు:ఖమునకు నామ-రూపాలు కూడా ఉండవు. ఇటువంటి శ్రేష్ఠ ప్రాప్తి ఇతర ఏ ఆత్మలకు లభించదు. డైరక్టు పిల్లలైనందున అత్యంత శ్రేష్ఠమైన తండ్రి సంతానమైనందున, పరమ పూజ్య తండ్రి సంతానమైనందున ఆత్మలైన మీరు కూడా డబల్ రూపములో పూజింపబడతారు. 1). సాలిగ్రామ రూపంలో 2). దేవీ దేవతా రూపంలో. ఇటువంటి విధి పూర్వక పూజ్యులుగా ధర్మపితలు గాని, గొప్ప పేరు ప్రఖ్యాతులు గలవారు గాని కాలేరు. కారణమేమి? ఎందుకంటే మీరు డైరక్టు వంశావళి. మీరు ఎంత భాగ్యశాలురో అర్థమయిందా? స్వయం భగవంతుడే మీ భాగ్యాన్ని పెంచుతున్నారు! కనుక సదా మీ భాగ్యాన్ని గుర్తుంచుకోండి. బలహీనమైన పాటలు పాడకండి. భక్తులు బలహీనమైన పాటలు పాడ్తారు. పిల్లలు తమ భాగ్యమును వర్ణిస్తూ పాడ్తారు. కనుక ఇప్పుడు మిమ్ములను మీరు నేను భక్తుడినా? కొడుకునా? అని ప్రశ్నించుకోండి. మీ శ్రేష్ఠ భాగ్యమేదో అర్థమయిందా? అచ్ఛా.

* ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. *



ఇటువంటి పదమాపదమ్ భాగ్యశాలురకు, బాబా డైరక్టు మొదటి రచనకు, సర్వ సంబంధాల సుఖానికి అధికారులు, సర్వ ప్రాప్తులకు అధికారులు, రాజ్యభాగ్యానికి, డబల్ పూజకు అధికారులు, తండ్రికి శిరస్సుకు కూడా కిరీటాలు- ఇటువంటి శ్రేష్ఠ ఆత్మలకు బాప్‌దాదా యాద్‌ప్యార్ మరియు నమస్తే.

వరదానము :- "ఒకే బలము ఒకే నమ్మకము "ఆధారము ద్వారా సఫలతను ప్రాప్తి చేసుకోగలుగు మాస్టర్ సర్వశక్తివాన్ భవ"

సత్యమైన లగ్నము గల పిల్లలు ఎవరైతే ఒకే బలము ఒకే నమ్మకము ఆధారముపై నడుస్తూ ఉంటారో వారికి సదా సఫలత లభిస్తున్నది, ఇక మీదట కూడా లభిస్తూ ఉంటుంది. ఎందుకంటే సత్యమైన లగ్నము విఘ్నాలను సహజంగా సమాప్తము చేసేస్తుంది. ఎవరు సర్వశక్తివంతులైన తండ్రి జతలో ఉంటారో, వారి పై ఎవరికి సంపూర్ణ విశ్వాసముంటుందో అక్కడ చిన్న-చిన్న విషయాలు(విఘ్నాలు) 'అసలు సమస్యే లేదు' అన్నట్లు సమాప్తమైపోతాయి. అసంభవము కూడా సంభవమైపోతుంది. వెన్నలో వెంట్రుక వలె అన్ని విషయాలు సులభమైపోతాయి. స్వయాన్ని ఇటువంటి మాస్టర్ సర్వశక్తివంతులుగా భావించి సఫలతా స్వరూపులవుతూ పోండి.

స్లోగన్:- "కనులలో పవిత్రతా ప్రకాశము, పెదవుల పై పవిత్రతా చిరునవ్వు కలిగి ఉండుటే శ్రేష్ఠమైన పర్సనాలిటీ."

* ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. * ఓం శాంతి - శివ బాబా యాద్ హై. *